ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -238 పేజీలు - 08 వెల - 04/-

ఆదివారం 29 జూన్ 2025



# కరాచీ టూ ఇండియా...వయా దుబాయ్



**ముంబై :** పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఎన్ని ఆంక్షలు ఉన్నప్పటికీ.. పాక్‌తో కొంతమంది దొంగతనంగా వ్యాపారం సాగిస్తున్నారు. తాజాగా నవీ ముంబైలోని పోర్టులో ఓ భారీ షిప్ వచ్చింది. అందులో ఏకంగా 39 భారీ కంటైనర్లు పాకిస్థాన్‌కు చెందినవిగా అధికారులు గుర్తించారు. పూర్తి వివరాలు చూస్తే.. అక్రమ వ్యాపారం నియంత్రణలో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ నవీ ముంబైలోని నవా షెవా ఓడరేవులో పాకిస్తాన్ నుండి వచ్చిన వస్తువులతో నిండిన 39 కంటైనర్లను స్వాధీనం చేసుకుంది. 1,115 మెట్రిక్ టన్నులు ఉన్న ఈ కంటైనర్లు సుమారు రూ. 9 కోట్ల విలువైనవిగా అధికారులు అంచనా వేశారు. పాకిస్తాన్ నుండి దిగుమతి చేసుకుంటున్న నిషేధిత వస్తువులను థర్ట్ పార్టీ కంట్రీస్ నుంచి ఇండియాలోకి దిగుమతి చేసుకునే ప్రయత్నం జరిగింది. ప్రధానంగా దుబాయ్, యూఏఈ ద్వారా అడ్డుకునేందుకు "ఆపరేషన్ డీప్ మానిఫెస్ట్" అనే కోడ్‌నేమ్‌తో కూడిన ఈ హై-స్టేక్స్ ఆపరేషన్ ప్రారంభించారు అధికారులు. ఈ ఆపరేషన్‌లో భాగంగానే ఈ కంటైనర్లు పట్టుబడ్డాయి.ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం.. స్వాధీనం చేసుకున్న వస్తువులు భారతదేశ దిగుమతి విధానాన్ని స్పష్టంగా ఉల్లంఘించాయి, ఇది పాకిస్తాన్ మూలాల ఉత్పత్తులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం, రవాణా చేయడాన్ని స్పష్టంగా నిషేధిస్తుంది. దిగుమతి చేసుకునే సంస్థ భాగస్వాములలో ఒకరిని గురువారం అరెస్టు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడుల తర్వాత, ప్రభుత్వం మే 2, 2025 నుండి పాకిస్తాన్‌లో ఉత్పత్తి అయిన లేదా ఎగుమతి చేసిన వస్తువుల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం లేదా రవాణా చేయడంపై సమగ్ర నిషేధం విధించింది. గతంలో, అటువంటి వస్తువులు 200 శాతం కస్టమ్స్ సుంకానికి లోబడి ఉండేవిఅయితే ఇన్ని కఠినమైన ఆంక్షలు ఉన్నప్పటికీ కొంతమంది దిగుమతిదారులు వస్తువుల మూలాన్ని తప్పుగా పేర్కొని, సంబంధిత షిప్పింగ్ పత్రాలను తారుమారు చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. "రెండు వేర్వేరు సందర్భాలలో ఈ సరుకులను నవా షెవా పోర్టులో స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకులను జంఇ-మూలం అని తప్పుగా పేర్కొన్నారు. కానీ, నిజానికి అవి పాకిస్థాన్ వస్తువులు. భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడానికి దుబాయ్ నుంచి వచ్చాయని దర్యాప్తులో తేలింది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటనలో పేర్కొంది.దర్యాప్తులో ఈ వస్తువులను మొదట పాకిస్తాన్ నుండి దుబాయ్‌కు ఒక సెట్ కంటైనర్లు, ఓడలపై రవాణా చేశారని, ఆ తర్వాత భారతదేశానికి వెళ్లే మరొక సెట్ కంటైనర్లు, ఓడలకు బదిలీ చేశారని తేలింది. ఇప్పటివరకు నిర్వహించిన దర్యాప్తులో సేకరించిన పత్రాల విశ్లేషణ, వస్తువులను మరింత పరిశీలించినప్పుడు పాకిస్తాన్‌లోని కరాచీ ఓడరేవు నుండి కార్గో తరలింపు మార్గాలు, దుబాయ్‌లోని జాబెల్ అలీ ఓడరేవు వద్ద భారత ఓడరేవులకు వెళ్లే మార్గంలో ట్రాన్స్‌షిప్‌మెంట్‌లు బయటపడ్డాయి. పాకిస్తాన్ సంస్థలతో డబ్బు బదిలీలు/ఆర్థిక సంబంధాలను కూడా అధికారులు గుర్తించారు. ఇది అక్రమ ఆర్థిక ప్రవాహాల గురించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తించింది. "ఈ మొత్తం కార్యనిర్వహణ విధానం పాకిస్తాన్, యూఏఈ జాతీయులతో కూడిన సంక్లిష్టమైన లావాదేవీల వెబ్ ద్వారా నిర్వహించారు. ఇది వస్తువుల నిజమైన మూలాన్ని, అంటే పాకిస్తాన్‌ను అస్పష్టం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ జోడించింది.

# రాహుల్, రేవంత్ టార్గెట్‌గా పీకే ఫైర్



**పాట్నా:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయం వేడెక్కింది. బీహార్ రాజకీయాల్లో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ స్పీడ్ పెంచారు. అధికార నితీష్ కుమార్, కాంగ్రెస్‌ను టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేశారు. తాజాగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ప్రశాంత్ కిషోర్ సవాల్ విసిరారు. బీహార్ పట్ల రాహుల్‌కు ఉన్న నిబద్ధతను పీకే ప్రశ్నించారు. జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'బీహార్‌లో అట్టడుగు వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పుకుంటున్నారు. బీహార్‌లోని గ్రామంలో ఒక్క రాత్రి రాహుల్ ఉండాలని సవాల్ చేస్తున్నాను. రాహుల్ రాష్ట్రానికి వస్తున్నారు.. పోతున్నారు. కానీ, ఎలాంటి యాత్రలు చేపట్టడం లేదు. రాహుల్ ఏదైనా ఒక గ్రామంలో ఒక్కరోజు ఉండగలిగితే.. ఆయన వ్యాఖ్యలను నేను అంగీకరిస్తాను. మీరు ఢిల్లీలో కూర్చుని.. బీహారీలను చూసి నవ్వండి. మాకు ఉపన్యాసాలు ఇవ్వడానికి మాత్రం ఇక్కడి రండి అని ఘాటు విమర్శలు చేశారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా పీకే టార్గెట్ చేసి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఆర్ఎస్ఎస్, బీజేపీ, టీడీపీతో సంబంధాలున్నాయి. చివరకు కాంగ్రెస్‌లో చేరి ముఖ్యమంత్రి కాగలిగారు. సీఎం అయిన తర్వాత ఆయన బీహారీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. శ్రమ చేయడం బీహారీల డీఎన్ఏలోనే ఉంది. బీహారీలు శ్రమ చేయడం కోసమే పుట్టారు అంటూ ఆయన మాట్లాడారు. ఆయన ఎందుకు అలా అన్నారు?. బీహారీ ప్రజల గురించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. బీహారీల ప్రజల పట్ల సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం, అగౌరవం ఉంది. 1989లో అప్పటి ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ బీహార్‌ను అభివృద్ధి కేంద్రంగా మారుస్తానని చెప్పారు. ఆ డబ్బు ఎక్కడికి పోయింది?. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలో ఉంది. కాబట్టి మీరు బీహార్‌కు ఏం చేశారో మాకు చెప్పండి? అని ప్రశ్నించారు. సిక్కులకు జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ క్షమాపణ చెబితే.. రాహుల్ గాంధీ బీహార్‌లో ప్రచారం చేసే ముందు బీహారీలకు కూడా క్షమాపణ చెప్పాలి. బీహారీలు శ్రమ కోసమే పుట్టినట్లయితే, మీరు ఇక్కడికి ఎందుకు వస్తున్నారు? తెలంగాణలో ప్రచారం చేసి అక్కడ మీ ఓట్లు పొందండి. బీహార్‌లో కాంగ్రెస్‌కు ఉనికి లేదు. రాహుల్ గాంధీకి నిజంగా రాజకీయ బలం ఉంటే, ఆయన బీహార్‌లో ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలి. లాలూ పార్టీలో పొత్తు లేకుండా బరిలో దిగాలి అని సవాల్ విసిరారు.

# ఇరాన్‌కు రూ.2.5 లక్షల కోట్లు ప్రతిపాదనను పరిశీలిస్తున్న ట్రంప్ కార్యవర్గం

**ఇంటర్నెట్‌డెస్క్:** పౌరుల అవసరాల కోసం అణు విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు ఇరాన్‌కు సహకరించే అంశాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యవర్గం పరిశీలిస్తోంది. దీనికింద టెహ్రాన్‌కు 30 బిలియన్ డాలర్ల(దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) సాయం చేసేలా ప్రతిపాదన ఉన్నట్లు సీఎన్ఎన్ పత్రిక కథనంలో పేర్కొంది. టెహ్రాన్‌ను ఎలాగైనా చర్చలకు టేబుల్ పైకి తీసుకువచ్చేలా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై అమెరికా దాడులు నిర్వహించిన మర్నాడు ట్రంప్ పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, గల్ఫ్ దేశాల ప్రతినిధులతోను శ్వేతసౌధంలో కొన్ని గంటల పాటు సమావేశం అయ్యారు. అదే సమయంలో కొందరు అమెరికా, పశ్చిమాసియా ప్రతినిధులు ఇరాన్‌కు చెందిన కీలక నాయకులతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఈ చర్చలు కొనసాగుతున్నట్లు సీఎన్ఎన్ వెల్లడించింది. కాకపోతే ఇరాన్ అణుశుద్ధి చేపట్టకూడదన్న తమ విధానంలో మాత్రం ఎటువంటి రాజీ పడకూడదని అమెరికా భావిస్తోంది. ప్రాథమికంగా పౌర అణు కార్యక్రమానికి 20 నుంచి 30 బిలియన్ డాలర్లు ఖర్చు కావచ్చని అంచనాకు వచ్చింది. అరబ్ భాగస్వాములు కూడా ఈ ఖర్చులో కొంత పంచుకోవాలని అమెరికా ఆశిస్తోంది. కొన్నాళ్ల క్రితం ఇరాన్-అమెరికా మధ్య చర్చల్లో కూడా పౌర అణు విద్యుత్తు కేంద్రాల ఏర్పాటు అంశం ప్రస్తావనకు వచ్చింది. ఆంక్షల తొలగింపుతోపాటు, వివిధ బ్యాంకుల్లో అమెరికా స్తంభింపజేసిన 6 బిలియన్ డాలర్లను వినియోగించుకొనే అవకాశం కల్పించాలన్న ప్రతిపాదన వచ్చింది. మరోవైపు ఇరాన్ మాత్రం అణుచర్చలు జరిపే ఉద్దేశం తమకు లేదని ఇప్పటికే తేల్చిచెప్పింది. ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా చేసిన దాడులు తమ అణుకేంద్రాలకు తీవ్ర నష్టం కలిగించాయని చెప్పారు. ప్రస్తుతం ఈ చర్చల కోసం ఖతార్ మధ్యవర్తిత్వం వహిస్తోందని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ వెల్లడించారు. ఇటీవల జరిగిన నాటో సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ వచ్చే వారం టెహ్రాన్‌తో చర్చలు జరుపుతానని ప్రకటించడం గమనార్హం.



# హార్ముజ్ మూసివేత గండం గడిచినట్లేనా?!

ఇరాన్‌పై ఇజ్రాయెల్ అమెరికాల యుద్ధం నేపథ్యంలో హార్ముజ్ జల సంధిని మూసివేస్తామని ఇరాన్ ప్రకటించడం కలకలం రేపింది. దీనికి ఎందుకంత ప్రాధాన్యం? ఇది ఇరాన్‌కు ఉత్తర భాగంలో, ఒమన్, యూఏఈ దేశాలకు పశ్చిమ భూభాగంలో ఉంటుంది. ఈ జలసంధి ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతాల్లో 50 కి.మీ. వెడల్పుతో ఉంటుంది. లోతు చాల ఎక్కువగా ఉండి పెద్ద రవాణా నౌకలు కూడా ప్రయాణించడానికి అనువుగా ఉంటుంది. ఇది గల్ఫ్ దేశాలను అరేబియా సముద్రానికి అనుసంధానిస్తుంది. హార్ముజ్ జలసంధి ద్వారా ఒక్క ఇరాన్ కాకుండా ఇంకా గల్ఫ్ దేశాలైన ఇరాక్, కువైట్, ఖతర్, సౌదీ అరేబియా, యూఏఈలు కూడా ఆయిల్ సరఫరా చేస్తుంటాయి. అమెరికాలోని ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ అంచనా ప్రకారం 2023లో ఈ జలసంధి ద్వారా 2 కోట్ల బారెళ్ల క్రూడ్ ఆయిల్ని ఆ యా గల్ఫ్ దేశాలు సరఫరా చేశాయి. దీని విలువ సుమారు 600 బిలియన్ల డాలర్లు. ఇది ఒక్క ఏడాదిలో జరిగిన ఆయిల్ సరఫరా విలువ. యూకే ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మాజీ డైరెక్టర్ సర్ అలెక్ యూన్గర్ అంచనా ప్రకారం ఈ జలసంధిని మూసివేయడం వల్ల ఆయిల్ రేట్లు అంచనాకు మించి పెరిగే అవకాశముంటుంది. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా ప్రభావి తమవుతాయి. ఈ జలసంధి ద్వారా ముఖ్యంగా ఆసియా దేశాలకు ఆయిల్ సరఫరా అవుతోంది. చైనా దిగుమతి చేసుకొనే 90% ఆయిల్ ఒక్క ఇరాన్ నుంచే సప్లై అవుతుంది. ఇండియా 60% క్రూడ్‌ను దిగుమతి చేసుకుంటోంది. దక్షిణ కొరియా 60%, జపాన్ ఉపయోగించే ఆయిల్‌లో మూడొంతులు ఈ జలసంధి ద్వారానే దిగుమతి అవుతోంది.

## ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక



**దిల్లీ:** ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. "పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు" అని అమిత్ షా వివరించారు.

## పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనండి



పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనాలని టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కోరారు. అమెరికాలో జననాల రేటు తగ్గుతుండటంపై మస్క్ ఆందోళన వ్యక్తంచేశారు. పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నదని, దాన్ని నివారించాలంటే సంతానం కనగలిగిన వాళ్లు కనీసం ముగ్గురికి జన్మనివ్వాలని సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక పేర్కొన్నది. దాన్ని ఉటంకిస్తూ మస్క్ తాజా పోస్టు చేశారు. ఈ నివేదిక ప్రకారం ధనిక దేశాలైన అమెరికా, ఇటలీ, జపాన్ తదితర దేశాల్లో జననాల రేటు ప్రతి ఏడాది తగ్గుతోందని, దాంతో జనాభా క్రమంగా పడిపోతోందని నిపుణులు పేర్కొన్నారు. దీనిని నివారించాలంటే సంతానం కనగలిగే మహిళలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని సూచించారు. అమెరికా లాంటి దేశాల్లో జననాల రేటు తగ్గుతుండటం వల్ల వారి నాగరికత పతనమయ్యే ప్రమాదం ఉందని మస్క్ హెచ్చరించారు. తన మాటలను నమ్మకపోతే మరో 20 ఏళ్లు వేచి చూడాలని రాసుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న జనాభాపై ఐక్యరాజ్య సమితి జనాభా నిధి సైతం ఆందోళన వ్యక్తంచేసింది. ఇటీవల యూఎన్ఎఫ్‌పీఏ విడుదల చేసిన నివేదిక.. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేట్లు క్రమంగా తగ్గుతున్నట్లు వెల్లడించింది. పలు ఆరోగ్య సమస్యల వల్ల దాదాపు వందల మిలియన్ల మంది ప్రజలు తాము కోరుకున్నంత మంది పిల్లలను కనలేకపోతున్నారని ఏజెన్సీ పేర్కొంది. సరైన భాగస్వామి దొరకకపోవడం పిల్లలను పెంచడానికి అధిక ఖర్చులు లాంటివి కూడా కారణమవుతున్నాయని తెలిపింది. మరోవైపు సంతానోత్పత్తి రేటును తగ్గించడంలో భారత్ గణనీయమైన పురోగతిని సాధించిందని యూఎన్ఎఫ్‌పీఏ భారత ప్రతినిధి ఆండ్రియా ఎం వోజ్నార్ పేర్కొన్నారు.

## స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దు



**ఇంటర్నెట్ డెస్క్:** ఒకే ఒక్క కుటుంబం వల్ల దేశంలో అత్యయిక పరిస్థితి ఏర్పడిందంటూ కేంద్ర మంత్రి జైశంకర్ కాంగ్రెస్‌ను పరోక్షంగా దుయ్యబట్టారు. కుర్చీ కోసం వారు ఏదైనా చేస్తారంటూ విమర్శలు గుప్పించారు. ఎమర్జెన్సీ ప్రకటించి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ హయాంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల దేశవ్యాప్తంగా చాలామంది జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. దేశంలో కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోవడం, ద్రవ్యోల్బణం ఎక్కువవడం వల్ల ప్రభుత్వానికి ప్రజాదరణ బాగా పడిపోయిందని జైశంకర్ అన్నారు. స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దనే పాఠాన్ని అత్యవసర పరిస్థితి నుంచి దేశం నేర్చుకుందని అన్నారు. అంతర్గత కారణాల వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఎమర్జెన్సీ ప్రకటించారని జైశంకర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ భారత రాజ్యాంగ విలువలను పక్కనపెట్టిందని.. ప్రజల ప్రాథమిక హక్కులు నిలిపివేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అప్పట్లో దేశ పౌరులు, పత్రికల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీవ్ర అణచివేతకు గురయ్యాయని, సుమారు 1.5 లక్షల మంది జైలు పాలైనట్లు తెలిపారు. అందువల్లే జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా జరుపుకున్నామన్నారు. కొంతమంది వ్యక్తులు రాజ్యాంగాన్ని పట్టుకొని ప్రజల్లో తిరుగుతారే కానీ.. వారి ఉద్దేశాలు మాత్రం రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ఉంటాయని విమర్శించారు. తాము చేసిన తప్పుల గురించి కాంగ్రెస్ నేతలు ఎప్పుడూ విచారం వ్యక్తంచేయరని.. వారి నిర్ణయాలు తప్పని ఒప్పుకోరని దుయ్యబట్టారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితికి 50 ఏళ్లు పూర్తవడంతో నాటి పరిస్థితులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించింది. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, ఎమర్జెన్సీ నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించినట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఇందులోభాగంగా అత్యవసర పరిస్థితికి సంబంధించిన అన్ని చట్టపరమైన రికార్డులను సేకరించి.. భావితరాల కోసం వాటిని భద్రపరచాలని ప్రధాని మోదీ అధికారులను ఆదేశించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -238 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 29 జూన్ 2025

# ఆగస్ట్ 15 నుంచే ఉచిత బస్సు

**ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15 నుంచే**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై చంద్రబాబు సమీక్ష

ఎన్నికల వేళ సూపర్ సిక్స్ హామీలు

హామీల అమలుకు కసరత్తులు చేస్తున్న కూటమి ప్రభుత్వం



ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు 'సూపర్ సిక్స్' లో మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ విద్యుత్ ఆధారిత ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

# అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'..




**● శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!**

- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా
- శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ
- భారత మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు ఇది తొలి అడుగు అని పేర్కొన్న ప్రధాని
- అంతరిక్షం నుంచి చూస్తే భూమిపై సరిహద్దులే కనిపించవన్న శుక్లా

**జూన్ 28ఆంధ్ర ప్రగతి :** భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది. భారత వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాడు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సంభాషణలో భాగంగా శుక్లా 'భారత్ మాతా కీ జై' అని నినదించారుమిగతాది 4లో...

# పట్టణాలకు మహర్దశ

- అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులు
- రూ.5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు ఆహ్వానం
- వీలైనంత త్వరగా లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు

4లో

# కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం

**2029లో నియోజకవర్గాల పునర్విభజన**

**జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే**

**పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది**

**పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, **జూన్ 28ఆంధ్ర ప్రగతి :** 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ



గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. మిగతాది 2లో...




# 'రా' కొత్త చీఫ్ గా పరాగ్‌జైన్

- ప్రస్తుత చీఫ్ రవి సిన్హా స్థానంలో బాధ్యతలు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్న జైన్
- ఇంటెలిజెన్స్ వర్గాల్లో 'సూపర్ స్లూత్'గా గుర్తింపు
- ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషించిన వైనం
- జైన్ 1989 పంజాబ్ కేడర్ ఐపీఎస్ అధికారి

4లో

# బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

**బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ చివరి దశకు**

**రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు**

**నేడు నోటిఫికేషన్..రేపు నామినేషన్ -జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం**

**ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం**




4లో




# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

**ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు**

**జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్**

గద్వాల,**జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)** పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు.శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మిగతాది 4లో...

# టీవీ కార్యాలయంపై బీఆర్ఎస్ దాడి

**కేటీఆర్‌పై ప్రసారమైన కథనానికి నిరసన**

**ఫర్నిచర్, కార్లపై రాళ్లు, ఓ ఉద్యోగికి గాయాలు**



**హైదరాబాద్, జూన్ 28ఆంధ్ర ప్రగతి :** హైదరాబాద్, ఫిలింనగర్‌లో ఉన్న మహా టీవీ కార్యాలయంపై బీఆర్ఎస్‌వీ కార్యకర్తలు శనివారం దాడి చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్‌పై ప్రసారం చేసిన కథనానికి నిరసనగా రాళ్లు, కర్రలతో దాడి చేశారు. సుమారు 20 మంది కార్యకర్తలు కార్యాలయంలోని సామగ్రి, బయట ఉన్న కార్లు ధ్వంసం చేశారు. మిగతాది 4లో...

# వన్ స్టాప్ సెంటర్ ను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 28:**నంద్యాల జిల్లా పట్టణ కేంద్రంలో దబ్రాల మాస్క్ దగ్గరలోని సఖి వన్ స్టాప్ సెంటర్ కేంద్రాన్ని నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ న్ల.యుగంధర్ బాబు గారు తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా వన్ స్టాప్ సెంటర్ ద్వారా ప్రజలకు అందుతున్న వివిద రకాల సేవలపై ఆరాతీసి అక్కడి పరిస్థితులను పరిశీలించి తన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో వన్ స్టాప్ సెంటర్ సెప్టెంబర్ 2024 లో ప్రారంబించడం జరిగింది. వన్ స్టాప్ సెంటర్లు హింసకు గురైన మహిళలకు అవసరమైన సేవలు అందించటం.బాధిత మహిళలకు న్యాయసహాయం, వైద్య సహాయం, కౌన్సిలింగ్ వంటి సేవలు కల్పించడం మరియు పోలీసు, లీగల్, మెడికల్, పునరావాసం వంటి విభాగాలతో సమన్వయం చెయ్యడం జరురుతుంది.మహిళలకు హింస నుండి రక్షణ, సాయంగా ఉండే కేంద్రాలుగా ఉంటూ మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల హింసలపై ఒకే చోట అన్ని సేవలను అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయిని, ప్రతి జిల్లా కేంద్రంలో కనీసం ఒక వన్ స్టాప్ సెంటర్ ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. మీరు ఓ ఎస్ సి గురించి తెలుసుకోవాలంటే 181 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చెయ్యవచ్చు లేదా మీ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని,నంద్యాల %శింఎ\% లో 13 మంది సిబ్బంది పనిచేస్తున్నారని,ప్రస్తుతం ముగ్గురు బాధితులు ఓ ఎస్ సి లో ఉన్నారు. ఓ ఎస్ సి లో ఎటువంటి సమస్యలు లేవని చెప్పారన్నారు.

**వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే ముఖ్యమైన సేవలు**

1.తాత్కాలిక నివాసం (సురక్షిత ఆశ్రయం): 5 రోజుల వరకూ ఉచితంగా ఉండే ఏర్పాటు.

2.అత్యవసర మరియు ప్రాథమిక వైద్య చికిత్స అందించడం.

3.ఉచిత లీగల్ సలహాలు మరియు అవసరమైతే లాయర్ సాయం.

4.పోలీసు సహాయంతో ఎఫ్ ఐ ఆర్ నమోదు, పోలీస్ స్టేషన్‌కు సమన్వయం చెయ్యడం

5.మానసిక, భావోద్వేగ సమస్యల పరిష్కారానికి సైకాలజికల్ కౌన్సిలింగ్ నిర్వహించడం.

6.అవసరమైన శిక్షణలు, జీవనోపాధి అవసరమైన పునరావాస అవకాశాలు కల్పించడం జరుగుతుంది.

7. మహిళలు శక్తి యప్ ద్వారా ఈ ఒన్ స్టాప్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చు.

ఈ కార్యక్రమలో అడిషనల్ ఎస్పీ గారితో పాటు మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు గారు,ఉమెన్ అండ్ చైల్డ్ డైరెక్టర్ లీలావతి,సిబ్బంది పాల్గొన్నారు.

# సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా రైతులకు మేలు చేయండి

### సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 28:** సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా రైతులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకోవాలని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి కోరారు. శనివారం విజయవాడలోని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆలోచనకు అనుగుణంగా రైతులకు మేలు జరిగే విధంగా సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ నిర్ణయాలు ఉండాలని కోరారు. సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా నంద్యాలలో ఈ ప్రొక్యూర్ మెట్ చేపట్టి గోదాములు తీసుకొని రైతుల ధాన్యం నిల్వలకు సహకరించాలని, సివిల్ సప్లయ్ కి కూడా గోదాములు అద్దెకు ఇవ్వడం వల్ల మేలు జరుగుతుందని, కర్నూలులో ఉన్న డివిజనల్ సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని అనంతపురంకు తరలించ వద్దని ఆయన కోరారు.

# నంద్యాల మీదుగా నాందేడ్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి నాందేడ్ కు వారాంతపు స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు.

### -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 28:**



నంద్యాల మీదుగా నాందేడ్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి నాందేడ్ కు వారాంతపు ఎక్స్ ప్రెస్ రైలు నడుపనున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం తెలిపారు. తన అభ్యర్థన మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణికుల రద్దీ కారణంగా వారంతపు నాందేడ్ బి తిరుపతిబినాందేడ్ స్పెషల్ ఎక్స్ప్రెస్ ను జూలై నెలలో రైలు నెంబర్ 07189 ప్రతి శుక్రవారం నాందేడ్ లో సాయంత్రం 4:30 గంటలకు బయలుదేరి నిజామాబాద్ మీదుగా చర్లపల్లి కి రాత్రి 9:30 గంటలకు బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ల, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాలకు శనివారం ఉదయం 5:30 గంటలకు వచ్చి, మళ్ళీ 5:35 గంటలకు తిరుపతికి వెళుతుందని, రైలు నెంబర్ 07190 తిరుపతిబి నాందేడ్ మళ్ళీ తిరుపతి లో ప్రతి శనివారం మధ్యాహ్నం 2:20 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 7:45 గంటలకు చేరుకొని చర్లపల్లి కి బయలదేరి ఆదివారం ఉదయం 1:40 గంటలకు చేరుతుందని, అదే రైలు నిజామాబాద్ మీదుగా నాందేడ్ కు ఉదయం 9:30 గంటలకు చేరుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. జూలై నెలలో మొత్తం 8 ట్రిప్పులు ఈ వారాంతపు ప్రత్యేక రైళ్లు తిరుగుతాయని, ఈ స్పెషల్ ఎక్స్ ప్రెస్ లు ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రయాణికులు ఈ వారంతపు స్పెషల్ ఎక్స్ప్రెస్ లను ఉపయోగించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# ఉమ్రా యాత్ర కు వెళ్తున్న వారికి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 28:**నంద్యాల తెలుగుదేశం పార్టీ 11 వ వార్డు ఇంచార్జ్ కట్టెల అఫ్జల్ బాష అమ్మగారు మరియు వారి తమ్ముడు అన్సర్ బాష ఉమ్రా యాత్ర కు వెళుతున్న శుభ సందర్భంగా అఫ్జల్ గారు స్థానిక ఎన్టీఆర్ షాది ఖానా నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు టీడీపీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ వారికి శుభాకాంక్షలు తెలియజేసి అలాగే సర్వమానవాళి మరియు ప్రపంచ శాంతి కోసం పవిత్రమైన మక్కా మదీనా లో ప్రార్థనలు చేయాలని కోరారు.

# హజ్ యాత్రను పూర్తిచేసుకొని

### మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఇస్మాయిల్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 28:** హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ హాజీ బెండకాయల ఇస్మాయిల్ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తిచేసిన నంద్యాలకు వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ బెండకాయల ఇస్మాయిల్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మెప్మా ఆధ్వర్యంలో సిఆర్పి లకు ట్యాబులు పంపిణీ చేసిన మంత్రి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ జూన్ 28:**నంద్యాల పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు . అనంతరం సీఆర్పీలకు మంత్రి ఫరూక్ గారి చేతుల మీదుగా మెప్మా ఆధ్వర్యంలో ట్యాబులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న , ఎంఈ గుర్రప్ప మరియు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శర వేగంగా రోడ్డు పనులు పూర్తి.

# కార్పెంటర్ అసోసియేషన్ స్థలాన్ని కూల్చే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

**ఆంధ్రప్రగతి బనగానపల్లె జూన్ 28:**

బనగానపల్లిలోని కార్పెంటర్ అసోసియేషన్ స్థలాన్ని బుల్డోజర్ ద్వారా కూల్చే కుట్రలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాలపై జరుగుతున్న చర్యలను సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాజ్ హుస్సేన్ గారు మాట్లాడుతూ %-%2020వ సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో బనగానపల్లిలోని పేద కార్పెంటర్లకు 1 ఎకరా 30 సెంట్ల ప్రభుత్వ భూమిని ఢీ పట్టా కింద మంజూరు చేసి రిజిస్టర్ చేయడం జరిగింది. ఆ స్థలంలో 120కుపైగా కార్పెంటర్ కుటుంబాలు ఇళ్లు నిర్మించుకొని, షాపులు వేసుకొని జీవనోపాధి పొందుతున్నారు. అదే విధంగా ముస్లింల మతపరమైన అవసరాలకు ఒక మసీదు కూడా నిర్మించబడింది.కానీ



ప్రభుత్వం మారిన తర్వాత, బీసీ జనార్దన్ రెడ్డి వ్యక్తిగత కక్షతో, మాజీ ఎమ్మెల్యే మంజూరు చేసిన స్థలాలను తవ్వకాలు, బుల్డోజర్లు తెచ్చి తొలగించాలనే హేయమైన ప్రయత్నం చేస్తున్నారని ఎజాజ్ హుస్సేన్ ఆరోపించారు. కాలువ వెడల్పు కోసం మసీదు ఆవరణ దాకా కూడా కూల్చే ప్రయత్నం చేయడం బాధాకరమని పేర్కొన్నారు.వాస్తవంగా కాలువ వెడల్పు నిర్మాణానికి అవసరమైన స్థలం 50-100 అడుగులు మాత్రమే అక్కడ 500 అడుగుల మేర ఖాళీ స్థలం ఇప్పటికే ఉంది.గతంలో అక్కడ వరదలు వచ్చిన చరిత్ర లేదు.కానీ వరదలు వస్తాయని సాకుతో కూల్చే కార్యక్రమం ఘోరమని తెలిపారు.తక్షణం ఈ అక్రమ తవ్వకాలు, బుల్డోజర్ చర్యలు నిలిపివేయాలి.ఏదైనా తీత పనులు వుంటే వాగు ప్రాంతంలోనే చేయాలి.మసీదు %ఉ% కార్పెంటర్ షాపులపై హానికర చర్యలు ఆపాలి.లేకపోతే ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎస్‌డిపిఐ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ కలాంజిల్లా నాయకులు మహబూబ్ బాషా ,అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాజిద్ ఖాన్, అత్తర్ హుస్సేన్, హుస్సేన్నా, నూరుల్లా, ఉమర్‌కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు చాంద్ బాషాయూనియన్ నాయకులు హుస్సేన్ భాషా, ఆసిఫ్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి విద్యావంతులుకండి.

**కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్రావతి.**

శిరివెళ్ళ జూన్ 28: మండల పరిధిలోని. యర్రగుంట్ల గ్రామంలో గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి.మంచి విద్యావంతులు కావాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి అన్నారు. మండల పరిధిలోని ఎస్ జి టి ఆర్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ కళాశాల లో అన్ని నూతన వసతులు, కల్పించడం జరిగింది అని, కళాశాలలో ఐదు రకాల కోర్సులు ఉన్నాయని తెలియజేశారు.విద్యార్థుల నాణ్యమైన బోధనకై మా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోచేరండి. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన బోధన అందించే లెక్చరర్ లు ఉన్నార అన్నారు. 1 బీఎస్సీ హానర్స్‌లో కంప్యూట ర్ సైన్స్ మ్యాథమెటిక్స్ 2. బీకాం హనర్స్ లో కంప్యూటర్ అప్లికేషన్స్, కామర్స్, 3 బిఎస్సి హానర్స్ లో కెమిస్ట్రీ బాటని 4. బీఎస్సీ హనర్స్ లో జువాలజీ బాటని, 5 బి ఏ హానర్స్ లో హిస్టరీ ఎకనామిక్స్ పొలిటికల్ సైన్స్ కోర్సులు ఉన్నాయన్నా రు.ఈ సంవత్సరం అడ్మిషన్లు ఆన్లైన్లో చేయబడునని తెలిపా రు.కళాశాలలో విద్యార్థులు త్వరగా చేరాలన్నారు. క్రమ శిక్షణకు నాణ్యమైన విద్యకు సత్ ప్రవర్తనకు ప్రాధాన్యత ఇవ్వబడును. మంచి వాతా వరణంలో కళాశాలలో తరగ తుల నిర్వహణ లో నిర్వహిం చడం జరుగుతుందన్నారు.

పీహెచ్డీ, నెట్ మరియు సెలెట్ వంటి విద్యార్హత లు గల అను భ వజ్ఞులైన అధ్యాపకులచే విద్య బోధన నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.

ప్రయోగ శాలల అన్ని సౌక ర్యాలు ఉన్నా యన్నారు.

రకరకాలైన పుస్త కాలతో కూడిన గ్రంథాలయం ఉంద న్నారు. వివిధ రకాలైన క్రీడల లో మంచి శిక్షణ ఇస్తున్నా మన్నారు. విద్యార్థినీ విద్యార్థు లకు ప్రత్యేక టాయిలెట్ సౌక ర్యం ఉందన్నారు. కళాశాలలో చేరే ప్రతి విద్యార్థికి



ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ సౌకర్యం ఉంద న్నారు. స్కిల్ హబ్ ఎంటర్ ప్రిపరేషన్ షిప్ డెవలప్మెంట్ సెల్ ద్వారా నైపుణ్యం పెంపొందించి సర్టిఫికెట్ కోర్సు ల నిర్వహణ ద్వారా విద్యార్థు లకు ఉద్యోగ అవకాశాలు కల్పి స్తామన్నారు.

పీజీ ఎంట్రన్స్ ఎక్జామినేషన్స్ కొరకు ఉచిత శిక్షణ , ఎన్ఎస్ఎస్ మరియు ఎన్ సిసి యూనిట్ ఏర్పాటు చేశామన్నారు. ఆన్లైన్ అడ్మి షన్ల కొరకు సీనియర్ అసి స్టెంట్ సిహెచ్ శివప్రసాద్ 9885140595 కు, సీనియర్ అసిస్టెంట్యై గురు రమేష్ 8187879784 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చునని, గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ ఇంద్రావతి తెలిపారు.

# చంద్రబాబు రీకాల్ కార్యక్రమం హాస్యాస్పదం

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి వాసంశెట్టి సుభాష్

కోనసీమ, **జూన్ 28ఆంధ్ర ప్రగతి :** రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం నిర్వహించడం అత్యంత హాస్యాస్పదమని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నో హామీలు అమలు చేయలేదని విమర్శించారు. సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేధం, వికలాంగుల పింఛన్ల పెంపు, ప్రత్యేక హోదా, 30 లక్షల ఇళ్ళ నిర్మాణం వంటి హామీలు అమలు చేయలేదన్నారు. జగన్ (ఈనీసప।స అఓ జా ఏజీణజీని) ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్వ నాశనం చేశారని మండిపడ్డారు. కమిషన్‌ల కోసం అమర్‌రాజా, కియా వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు జగన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని లేని రాష్ట్రం చేశారన్నారు. నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీలు అంటూ వారికి ఒక రుణం కూడా మంజూరు చేయలేదని విమర్శలు గుప్పించారు. ఎస్సీలకు సంబంధించి 26 పథకాలను రద్దు చేసింది జగన్ ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. అనేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు గానీ ఒక్క పైసా కూడా కార్పొరేషన్‌లకు వేయలేదన్నారు. ప్రజలు జగన్‌ను విశ్వసించలేదని.. అందుకే 11 సీట్లకు పరిమితం చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు జగన్‌ను అంత దారుణంగా చీదరించుకున్నా బుద్దిలేకుండా రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం చేపట్టడం దారుణమంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ వాళ్ళ పరిస్థితి నూతిలో కప్పల మాదిరిగా ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యలు చేశారు.

# జీవో నెంబర్ 4 దివ్యాంగ క్రీడాకారులకు గొప్ప వరం.

**మంత్రి ఎన్ఎండి ఫరూక్. -నంద్యాలకు చేరుకున్న పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర రథం.**

**ప్రభుత్వ ఉద్యోగాలలో మూడు శాతం క్రీడా కోటాలో దివ్యాంగ క్రీడాకారులకు అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వం.**

**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర, జిల్లా పారా స్పోర్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 28:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారుల కోసం నిర్దేశించిన మూడు శాతం కోటాలో దివ్యాంగ క్రీడాకారులకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 4 జారీ చేశారు. ఈ జీవో ద్వారా దివ్యాంగ క్రీడాకారులు అంతర్జాతీయ, జాతీయస్థాయిలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఈ సందర్భంగా జీవో జారీ చేసిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలపడం కోసం, జీవోపై దివ్యాంగ క్రీడాకారులలో అవగాహన పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో, రాష్ట్ర పారా స్పోర్ట్స్ కార్యదర్శి రామస్వామి నిర్వహణలో శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుండి మొదలుపెట్టిన రాష్ట్ర వ్యాప్త పారాస్పోర్ట్స్ చైతన్య రథయాత్ర శనివారం నంద్యాలకు చేరుకున్న సందర్భంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవికృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఏ.వి.ఆర్.ప్రసాద్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, యాత్ర నిర్వాహకులు, రాష్ట్ర పారా స్పోర్ట్స్ కార్యదర్శి రామస్వామి, జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం కార్యదర్శి ఎం.పి.వి రమణయ్య లతో కలిసి పారాస్పోర్ట్స్ చైతన్య యాత్ర గోడ పత్రికలను(పోస్టర్స్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో నంద్యాలలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు మూడు వేల నుండి పెన్షన్ ఆరు వేలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిందని, అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం దివ్యాంగ క్రీడాకారులకు జీవో నెంబర్ నాలుగు ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడం దివ్యాంగ క్రీడాకారులకు గొప్ప వరం లాంటిదన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని,దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో క్రీడలు నేర్చుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానికంగా దివ్యాంగులకు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం కేటాయించి, ఇల్లు కట్టించడంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. డాక్టర్ రవి కృష్ణ, రామస్వామి, ఎంపీ వి రమణయ్య మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి పెన్షన్ రెట్టింపు చేయడమే కాకుండా క్రీడా పాలసీలో దివ్యాంగ క్రీడాకారులకు ప్రత్యేక వసతులు కల్పిస్తూ, దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు పరుస్తూ, విశాఖపట్నంలో 22 ఎకరాలలో ప్రత్యేక దివ్యాంగ క్రీడాకారుల స్టేడియం నిర్మాణానికి పూనుకుని, దివ్యాంగ క్రీడాకారులు ఒలింపిక్స్ లో, అంతర్జాతీయ క్రీడల్లో బంగారు పతకం సాధించిన వారికి ఏడు కోట్లు, రజత పతకం సాధించిన వారికి ఐదు కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి మూడు కోట్లు, ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి మూడు కోట్లు, రజత పతకం సాధించిన వారికి రెండు కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి కోటి రూపాయలు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పారాస్పోర్ట్స్ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఏ వి ఆర్ ప్రసాద్, రాష్ట్ర పారా స్పోర్ట్స్ కార్యదర్శి రామస్వామి, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి, చలం బాబు, పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రలో పాల్గొంటున్న గుంటూరు పారాస్పోర్ట్స్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, నెల్లూరు జిల్లా పారాస్పోర్ట్స్ సంఘం అధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, జాతీయ స్థాయి పతకం సాధించిన దివ్యాంగ క్రీడాకారుడు వెంకట్, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, వెంకటరావు, ప్రధాన కార్యదర్శి రామలింగం, దివ్యాంగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ్ కిషోర్, జిల్లా పారాస్పోర్ట్స్ సమన్వయకర్త హనీఫ్ ఖాన్, ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, కార్యదర్శి ఇంతియాజ్, సంయుక్త కార్యదర్శులు మధు కుమార్, దుర్గారావు, కోశాధికారి ఆలా మధు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల సక్రమ నిర్వాహనే ప్రజాస్వామ్య అమలుకు నాంది.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 28:**

ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షరాలు శ్రీమతి ప్రసన్న కుమారీ ఆధ్వర్యంలో జులై నెలలో జరుగబోయే గ్రామ సభలు పక్కడబందిగా, జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీలలో పూర్తి స్థాయిలో పంచాయతీ రాజ్ చట్టములో తెలిపిన విధముగా వారం రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించే విధముగా షెడ్యులు ను తయ్యారు చేసే విధముగా అన్ని మండలాల అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని నంద్యాల జిల్లా పంచాయతీ కార్యాలయములోని అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భముగా ప్రసన్న కుమారీ మాట్లాడుతూ గ్రామభ్యుదయమే దేశాభివృద్ధికి మూలం గాంధీ కళాలుగన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే గ్రామ సభలు సక్రమంగా నిర్వహించాలని. 74 వ రాజ్యాంగం



సవరణాల ద్వారా స్థానిక ప్రభుత్వాలు కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు డైరెక్ట్ గా గ్రామ పంచాయతీలకు కేటాయించి ఆ నిధులను సక్రమంగా అమలు చేసుకోవ డా నికి గ్రామములోని ఓటు హక్కు కల్గిన ప్రతి ఓటరు గ్రామ సభలో పాల్గొని సమైక్యంగా చర్చించి నిధుల సక్రమంగా వినియోగించుకోవడానికి గ్రామ ప్రజలందరూ కలిసి నిర్ణయము తీసుకోవడము కొరకే గ్రామ సభల ముఖ్య ఉద్దేశం. కావున మా ఐక్య వేదిక గ్రామాలలో తిరిగి గ్రామ సభలపై అవగాహన కల్గిస్తూ చైతన్యం చేస్తూ ఉన్నదని తెలిపారు. గ్రామ కార్యదర్శి గ్రామ సభల విషయము గ్రామాలలో దండోరా వేయించి, ప్రధాన కూడాళ్లలో నోటీసులు అంటించి ఆ గ్రామములోని వివిధ ప్రజాసంఘాల నాయకులను, పొదుపు సంఘం లీడర్లను అందరిని ప్రత్యేకంగా ఆహ్వానించి గ్రామ సభలు విజయవంతం చేయడానికి ప్రయత్నించాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ప్రసన్న కుమారీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి రహంతుల్లా, నంద్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి శివ శంకర్, మహిళా విభాగపు కోశాధికారి శ్రీమతి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# సుఖ నిద్ర - ఆరోగ్యానికి మూల కారణం.!

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 28:** ప్రస్తుత ఆధునిక యుగంలో ఆరోగ్యం పై నిరంతరం ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి. రోజంతా ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉండాలంటే కంటినిండా నిద్ర పోవడం తప్పనిసరి. సుఖ నిద్ర పై ప్రజల్లో అవగాహణ అవసరమని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. మనిషి తన యాంత్రిక జీవితంలో జీవన సరళిలో ఎన్నో వత్తిళ్ళకు శారీరక అలసటకు గురి అగుచున్నాడు. దీని వల్ల శారీరక మానసిక ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. నిద్ర లో ఉపశమనం పోందవలసిన శారిరక మానశిక ఒత్తిళ్ళు నిద్ర రాక మరింతగా ఆరోగ్యాన్ని క్షిణింపజేస్తున్నాయి. ఎవ్వరైతే సుఖ నిద్ర ద్వారా తమ శారీరక మానసిక అలసటను తీర్చుకుంటారో వారే మరుసటి రోజు ఆహ్లాదంగా ఉత్సాహంగా తమ జీవితంలో ఆరోగ్య అభివృద్ది చెందుతూ ఉంటారని సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి తెలియజేశారు. అసలు నిద్ర పట్టక పోవడానికి మనమే కారణమని మనం పడుకునే సమయంలో కూడా ఆనందం కలిగించే ఆలోచనలు చెయ్యకుండా



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త, డోన్.

మన సమస్యలకు పరిష్కారము బెడ్ మీదనే ఆలోచన చేస్తుంటారు. శరీరం మనసులకు విశ్రాంతి కోసం నిద్ర రాకుండా ఆలోచన చేస్తుంటారు. ఏదైనా ఆలోచనలు జాగృతావస్థలో చెయ్యాలి గాని నిద్రావస్థలో కాదు. అలాగే నిద్రకు ఆద్యాత్మిక భావనలు జోడిస్తే త్వరగా నిద్రా వస్థలోకి జారుకోవచ్చు. నిద్ర అనేది కూడా ఒక శారీరక అవసరం. మనిషికి శరీరం మనస్సు తమకు తాము శక్తివంతంగా మార్పు చెందే సహజ ప్రక్రీయనే నిద్ర. ఎలాగైతే ఆకలిగోన్నప్పుడు ఆహరం తీసుకుంటామో అలాగే నిద్ర వస్తూంటే కూడా శరీరం తనకు మరుసటి రోజు కోసం శక్తివంతగా మారే ప్రయత్నం చేస్తుందని భావించాలి. నిద్ర రాని మనిషి యొక్క ఆరోగ్యం నానాటికి క్షీణించి నిద్రలేమి వ్యాధి పట్టుకుంటుందని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. నిద్రలేమి,నిద్రరాకపోవడాన్ని నిర్లక్షం చేస్తె అనేక రకాలైన శారీరక , మానశిక రోగాలు మొదలై బద్దకం,డిప్రెషన్ ,ఆత్మవిశ్వాసం లోపిస్తుంది. కనుక నిద్రరాకపోవడాన్ని ఆషామాషి వ్యవహరంగా భావించక సుఖ నిద్రకు కావలసిన అన్ని జాగ్రత్తలు పాటించాలి అలాగే యోగ వ్యాయామాలు ,ధ్యానం ,ఆహర నియమాలు పాటించాలి. జబ్బు తీవ్రత కాకుండానే వైద్యనిపుణులను సంప్రదించి తగు చికిత్స చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి సూచించారు.

# శర వేగంగా రోడ్డు పనులు పూర్తి.

**నస్యం కుటుంభం తోనే నంద్యాల అభివృద్ధి.**

**38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 28:** నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు ఇటీవల కాలంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి.ఫరూక్ చేతుల మీదగా 10 లక్షల రూపాయల వ్యయంతో రెండు జీఎస్పీ రోడ్ల భూమి పూజ చేయడం



జరిగింది. భూమి పూజ చేసిన కొద్ది రోజులలోనే రోడ్డు పనిని ప్రారంభించి పూర్తి చేయడం జరిగింది. అని వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు అన్నారు. అంతేకాక వార్డు నందు కాలువలు,రోడ్లు,డ్రైనేజి వంటివి అధికారం వచ్చిన మొదటి సంవత్సరం లోపే దాదాపు మూడు కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరిగింది అని ఆయన అన్నారు. వార్డు అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న మంత్రి కుమారులు ఫిరోజ్ కు ఫయాజ్ కు వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడుకు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున కృతజ్ఞతలు తెలియజేశారు.

# దివ్యాంగులకు ఇంటిస్థల పట్టాతో పాటు పక్కా ఇల్లు మంజూరుకు కృషి చేస్తా.

**-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 28:**

దివ్యాంగుల విన్నపం మేరకు మీకు ఇంటి స్థలంతో పాటు పక్కాగృహలు మంజూరుకు కృషి చేస్తానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో అసెస్మెంట్ ఏ డి ఐ పి పథకం




ద్వారా వికలాంగులు, వృద్ధులకు ఉచిత పరికరాలు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మనందరి టీడీపీ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ఏడాది పాలనలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు 90 శాతం నెరవేర్చారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విభిన్న ప్రతిభావంతుల సమస్యలు తొలగించడం జరుగుతుందన్నారు. కొందరు దివ్యాంగులు ఇళ్ల పట్టాలు ఇప్పించి పక్కా గృహాలు మంజూరు. చేయించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కోరడంతో మీకు అండగా ఉంటూ నా జిల్లా లోని అర్హులైన దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలంతో పాటు పక్కా గృహాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు పల్లె రఘురామిరెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, నందికొట్కూరు మండల స్థాయి అధికారులు పాల్గొని దివ్యాంగుల, వృద్ధుల ప్రత్యేక శిబిరంను విజయవంతం చేశారు.

# గిరిజనులకు ఉపాధి కల్పనకు కృషి చేయాలి.

**ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 28:

నంద్యాల మున్సిపల్ పరిధిలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లను రోస్టర్ పద్ధతి ద్వారా కేటాయించి గిరిజనులకు రావాల్సిన 6 శాతం రిజర్వేషన్ కల్పించి ఉపాధి కల్పనకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. ఈ మేరకు నంద్యాల మున్సిపల్ కమిషనర్ను తమ సంఘ నాయకులతో



మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్, కూరగాయల మార్కెట్ రూమ్స్, ప్రతి ఒక్కటి గిరిజనులకు అందేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా గిరిజనులకు దక్కాల్సిన ఆరు శాతాన్ని అమలు చేసి ఉపాధి కల్పనకు కృషి చేయాలన్నారు. డిప్లమా, ఇంజనీరింగ్, డిగ్రీ చదువుకున్న నిరుపేద గిరిజనులకు ఔట్సోర్సింగ్ పద్ధతి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవనాధారానికి కృషి చేయాలని కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ టెండర్లలో సమాచారం ఇచ్చి వారికి రావాల్సిన 6 శాతం రిజర్వేషన్ ప్రకారం రోస్టర్ పద్ధతిని పాటించాలన్నారు. ఆయనతోపాటు రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి నాయక్, సురేష్ నాయకులు ఉన్నారు.

# మహా న్యూస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..!

**ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జయ ప్రకాశ్ నారాయణ.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 28:**

మహా న్యూస్ టీవీ చానెల్ కార్యాలయంపై కర్రలతో,రాళ్ళతో భారతీయ రాష్ట్ర సమితి,తెలంగాణ రాజకీయ పార్టీ నాయకులు దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేని ఐ.ఆర్.ఏ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జయ ప్రకాశ్ నారాయణ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో నిజాన్ని నిర్భయంగా సమాజానికి చూపించే మీడియాను కట్టడి చేయాలన్న దుర్మార్గమైన ఆలోచనతో ఇలాంటి దాడులు చేయడం దారుణమని అన్నారు. రాజకీయ పార్టీలు భయభ్రాంతులకు గురి చేయడం మీడియా స్వేచ్చను కాలరాయాలని చూస్తే,ప్రజలు వాళ్లను రాజకీయంగా భూస్థాపితం చేసే దానికి సిద్ధంగా ఉంటారని అన్ని రాజకీయ పార్టీలు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. నిజాన్ని నిర్భయంగా,ధైర్యంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళేది మీడియానే అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. మీడియాపైన మరియు కార్యాలయాలపైన దాడి చేయడం క్షమించరాని నేరం ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టి ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను బతికించాలని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ తరపున డిమాండ్ చేస్తున్నాం.

# ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకానికి శంకుస్థాపన

## ప్రజలకు సేవ చేయడమే కూటమి లక్ష్యం -కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, జూన్ 28ఆంధ్ర ప్రగతి :** ప్రభుత్వాన్ని ఎదిరిస్తే ప్రభుత్వ పథకాలు కట్ చేయడం వంటి సంస్కృతి మా కూటమి ప్రభుత్వానికి లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ఆయన.. పాతపట్నంలో 265 కోట్ల రూపాయలతో చేపట్టనున్న ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు.. పాతపట్నం నియోజకవర్గంలోని బూరగాం గ్రామంలో 265 కోట్ల రూపాయలతో ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లాగా ఇసుక మాఫియా, భూదందాలు, లిక్కర్ మీద సొమ్ము చేసుకోవడం లేదన్నారు.. ప్రభుత్వాన్ని ఎదిరిస్తే ప్రభుత్వ పథకాలు కట్ చేయడం వంటి సంస్కృతి కూడా మా కూటమి ప్రభుత్వానిది కాదన్నారు.. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు స్వాతంత్రం వచ్చేటట్లుగా స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని పేర్కొన్నారు.. ప్రజలు ఎవరైనా సమస్యలు పరిష్కరించుకుంటే మమ్మల్ని అక్కడికక్కడే నిలదీస్తే మేం వారిపై ఎటువంటి అధికార జులుం ప్రదర్శించకుండా.. సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు. మరోవైపు, శ్రీకాకుళం జిల్లాలో ఇండియా టర్న్స్ పింక్ సంస్థ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అ÷ూఖీ ద్వారా మహిళలకు ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.. ఈ కార్యక్రమం ద్వారా శ్రీకాకుళం జిల్లాలోని 10,000 మంది గ్రామీణ మహిళలకు ఉచితంగా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పించబడుతుంది. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం మహిళలో అవగాహన పెంపొందించి క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, తద్వారా జీవితాలను రక్షించడం అన్నారు.. ఈ కార్యక్రమంలో నాతో పాటు ౦౦ఎ చైర్మన్ విపిన్ కుమార్, ఊఖీ సభ్యులు శ్రీనివాస్, ఇండియా టర్న్స్ పింక్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎమ్మెల్యేలు గొండు శంకర్ ,బగ్గ రమణ మూర్తి పాల్గొన్నారు. గ్రామీణ సమాజాలలోని మహిళలకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ మరియు ముందస్తు రోగ నిర్ధారణ సేవలను అందించేందుకు మేం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

# చంద్రబాబు హామీల అమలులో ఘోర విఫలం.



**కాకినాడజూన్ 28 ,జర్నలిస్ట్ జర్నీ న్యూస్:**
ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో చంద్రబాబు ఘోరంగా విఫలమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల విమర్శించారు.జిల్లాల పర్యటనలో భాగంగా శనివారం కాకినాడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కళా వెంకట్రావు భవనంలో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. తొలుత స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "సూపర్ సిక్స్" హామీలు అన్నీ కేవలం ప్రచార హంగుకు మాత్రమేనని, వాస్తవంలో అవి "సూపర్ ఫ్లాప్" అయ్యాయని ఎద్దేవా చేశారు.అన్ని వర్గాలకు సాయమందిస్తామన్న మాటల వెనుక ఇప్పుడు ఆంక్షలు, నిబంధనలు పెట్టడం అన్యాయమని తెలిపారు.
ప్రజల తరపున పోరాడే పార్టీ - కాంగ్రెస్ మాత్రమే అన్నారు.రాష్ట్రంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నా, ప్రజల సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు."మహా సముద్రం లాంటి కాంగ్రెస్"లో ప్రాంతీయ పార్టీలు కలవడం అనివార్యమని పేర్కొన్నారు.
విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ బలంగా డిమాండ్ చేస్తోందని చెప్పారు.ఉక్కు కోసం ఉద్యమిస్తున్న ప్రజలకు మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునరుత్థానానికి కృషి కొనసాగుతుందని తెలిపారు.కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు నియోజకవర్గాల స్థాయిలో పర్యటనలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.పార్టీకి అంతర్గతంగా ఉన్న వర్గ పోరులను నివారించి, అందరికీ సమాన ప్రాతిపదికన అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.పాతతరం నాయకులతో పాటు యువతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పార్టీకి కొత్త శక్తిని అందిస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా ఆమె పార్టీ కార్యకర్తలకు ధైర్యం కలిగిస్తూ, ప్రజల నమ్మకాన్ని పొందేందుకు నిరంతరంగా పనిచేస్తామని తెలిపారు.అనంతరం నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గ వారిగా నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు.కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి, సీడబ్ల్యూసీ సభ్యులు డా.ఎంఎం. పళ్ళంరాజు,జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానంద రావు, నగర అధ్యక్షుడు చెక్కా నూకరాజు, ఐఎన్టీయూసీ అధ్యక్షుడు తాళ్ళూరి రాజు, గాంధీ రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ మోసాలు పెరిగాయి

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: హోంమంత్రి అనిత

**విజయవాడ జూన్ 28ఆంధ్ర ప్రగతి :**
"గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండండి. క్షణికావేశంలో వాటిని క్లిక్ చేస్తే మీ కష్టార్జితం మొత్తం సైబర్ నేరగాళ్ల పాలవుతుంది" అంటూ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రజలను తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయని, సాంకేతికతను మంచి కోసం ఎంతగా వాడుతున్నామో, చెడుకు కూడా అంతేస్థాయిలో వినియోగిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో శనివారం జరిగిన 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**టెక్నాలజీతోనే నేరాలకు అడ్డుకట్ట**
సైబర్ నేరాలతో పాటు, భౌతిక నేరాలను కూడా సాంకేతిక పరిజ్ఞానంతోనే అరికట్టగలమని మంత్రి అనిత స్పష్టం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతల




పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రతి వీధి, ప్రతి గ్రామాన్ని సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకురావడమే మా లక్ష్యం. టెక్నాలజీ వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుండటం అభినందనీయం" అని ఆమె అన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి ఏర్పాటుతో రాష్ట్రవ్యాప్తంగా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

**ప్రార్థనా మందిరాలకు 'సురక్షా' కవచం**
ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని ఆలయాలు, చర్చిలు, మసీదుల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన 28 'సురక్షా డివైస్ కిట్ల'ను మంత్రి పంపిణీ చేశారు. ఈ పరికరాల ద్వారా ప్రార్థనా మందిరాల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, "ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత సమాజం సాధ్యం. 'సురక్షా 360' కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసి, ప్రతి పౌరుడికి భద్రతాభావం కల్పిస్తాం" అని భరోసా ఇచ్చారు.

# మహాటీవీ ఆఫీసుపై దాడి.. తీవ్రంగా స్పందించిన రేవంత్ రెడ్డి

**దాడిని అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించిన రేవంత్ రెడ్డి**
**ప్రజాస్వామ్యంలో ఇలాంటివి సమర్థనీయం కాదన్న ముఖ్యమంత్రి**
**దాడిని ఖండించిన మంత్రి కోమటిరెడ్డి**




**హైదరాబాద్, జూన్ 28ఆంధ్ర ప్రగతి :**
ప్రముఖ తెలుగు వార్తా ఛానల్ మహాటీవీ కార్యాలయంపై జరిగిన దాడిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ఆయన సామాజిక మాధ్యమం ద్వారా స్పందించారు. మీడియా సంస్థపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని, దీనిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి దాడులకు ఏమాత్రం తావులేదని రేవంత్ రెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.మహా న్యూస్ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు ఎటువంటి స్థానం లేదని, మీడియా సంస్థలపై దాడులు చేయడం అంటే ప్రజల అభిప్రాయ స్వేచ్ఛను అణచివేయాలనే దురుద్దేశంతో కూడిన చర్య అని ఆయన అన్నారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఈ ఘటనను నిర్దాక్షిణ్యంగా చూడాలని, ఈ దాడిలో పాలుపంచుకున్నవారితో పాటు, ఈ ?దాడి వెనుక నిలిచినవారినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను సూచిస్తున్నానని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను సహించేది లేదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడడమే మనందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు.

# పూరి రథయాత్రలో తొక్కిసలాట

## వందలాది మందికి తీవ్ర గాయాలు

## వివిధ ఆస్పత్రుల్లో వారికిచికిత్స



**భువనేశ్వర్, జూన్ 28ఆంధ్ర ప్రగతి :** ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది. ÷-షతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు. బాలగండి ప్రాంతానికి సమీపంలో జరిగిన రథయాత్రలో అనేక మంది గాయపడ్డారని వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ స్పందించారు. గాయపడిన వారికి చికిత్స అందించే విధంగా ఏర్పాట్ల చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# పివికి చంద్రబాబు, లోకేశ్ ఘన నివాళి

**అమరావతి జూన్ 28ఆంధ్ర ప్రగతి :** మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నివాళు లర్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. పీవీని స్మరించుకున్నారు. ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను దేశ పరిస్థితిని మార్చేశాయని గుర్తు చేసుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని అంటూ కొనియాడారు. 'భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 104వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఆర్థిక సంస్కరణల ద్వారా దేశగతిని మార్చిన పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగానే నిలుస్తారు. ఆ మహనీయుడి స్మృతికి మరొక్క మారు నివాళి అర్పిస్తున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు

## ఎన్ఐఎకు బబదిలీ చేస్తూ ఆదేశాలు




**అమరావతి, జూన్ 28ఆంధ్ర ప్రగతి :** విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు బదిలీ అయింది. సిరాజ్ ఉర్ రెహ్మాన్, సయ్యద్ సమీర్‌ల ఉగ్రకుట్ర కేసును కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం ఎన్ఐఏకు అప్పగించింది. ఇద్దరు నిందితులు హైదరాబాద్, విజయనగరంతో పాటు దేశంలోని పలు చోట్ల బాంబు పేలుళ్లకు కుట్ర ప్లాన్ చేశారు. సిరాజ్, సమీర్‌లు ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైల్లో ఉన్నారు. త్వరలోనే నిందితులు ఇద్దరినీ ఎన్ఐఏ అదుపులోకి తీసుకోనుంది. ఇద్దరినీ ఎన్ఐఏకు అప్పగించేందుకు విజయనగరం పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. విజయనగరంకు చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ హైదరాబాద్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద భావజాలం ఉన్న వారితో ఏర్పాటు చేసుకున్న సంబంధాలు, ఇతర కార్యకలాపాలపై ఎన్ఐఏ కొన్ని నెలలుగా కన్నేసి ఉంచింది. సికింద్రాబాద్ బోయగూడకు చెందిన సయ్యద్ సమీర్‌తో కలిసి సిరాజ్ భారీ పేలుళ్ల కుట్రకు పథకం రూపొందించి.. అమలు చేసే దశలో దొరికిపోయాడు. మే 16న సిరాజ్, సమీర్‌లను విజయనగరం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు కోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించింది. ఎన్ఐఏ, యాంటీ బాంబ్ స్క్వాడ్, మిగిలిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ విజయనగరంలో ఇద్దరినీ వారం రోజుల పాటు విచారించారు. గడువు ముగిసిన వెంటనే సిరాజ్, సమీర్‌లను కోర్టులో హాజరుపర్చగా.. మరోసారి రిమాండ్ విధించడంతో విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి నుంచి సేకరించిన ఆధారాలపై ఇంకా లోతైన దర్యాప్తు అవసరమని ఎన్ఐఏ భావించింది. కేసును ఎన్ఐఏకు అప్పజెప్పాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తాజాగా ఆదేశాలను జారీ చేసింది. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్, చెన్నై, ముంబై, ఢిల్లీలోని ఎన్ఐఏ అధికారులు 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. సౌదీలో ఉన్న ఇమ్రాన్ సహాయంతో పేలుళ్లకు సిరాజ్ చేశాడు. ఇమ్రాన్ పంపిన డబ్బులతో సిరాజ్ పేలుడు పదార్థాలను కొనుగోలు చేశాడు.

# తిరుమల యాత్రికులకు బీమా



**తిరుపతి జూన్ 28ఆంధ్ర ప్రగతి :** శ్రీవారి దర్శనం కోసం తిరుమల వచ్చే యాత్రికులందరికీ బీమా సదుపాయం కల్పించే దిశగా టీటీడీ యోచిస్తోంది. దీనిపై ఇంకా స్పష్టమైన ప్రతిపాదన రూపుదిద్దుకోనప్పటికీ సాధ్యాసాధ్యాలపై పాలక, అధికారవర్గాల్లో ఆలోచన మొదలైంది. అయితే రోజువారీగా భారీగా వచ్చే భక్తులకు బీమా కల్పించడం సాధ్యమేనా? దర్శనంటికెట్ గానీ, టైమ్ స్లాట్ టోకెన్ గానీ లేకుండా వచ్చే సర్వదర్శనం భక్తుల మాటేమిటి? అంటూ తర్జనభర్జనలు సాగుతున్నాయి.ఈ నెల 17న తిరుమలలో జరిగిన టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశంలో అజెండాతో సంబంధం లేకుండా తిరుమల యాత్రికులకు బీమా సదుపాయం కల్పించడంపై కొందరు పాలకవర్గ సభ్యులు, అధికారుల మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. తిరుమల వచ్చి వెళుతున్న భక్తులు అనారోగ్యం బారిన పడినా, గాయపడినా ఇప్పటి వరకూ వైద్య సదుపాయం కల్పిస్తున్నారు. అలాగే ఎవరైనా అనారోగ్యంతోనో లేక ప్రమాదాల్లోనో మరణిస్తే ఎక్స్‌గ్రేషియా తరహాలో ఆర్థిక సాయం అందిస్తున్న ఉదాహరణలూ ఉన్నాయి. తిరుమల ఘాట్ రోడ్డులో తరచూ ప్రమాదాలు జరిగి పలువురు గాయపడుతున్నారు. అరుదుగా మరణాలు కూడా సంభవిస్తున్నాయి. వీటికి తోడు నడక దారిలో వన్యప్రాణుల మూలంగా భక్తులకు ప్రమాదం పొంచి ఉంటోంది. అయితే ఈ ఘటనల్లో ఎప్పుడూ టీటీడీ పెద్దగా ఒత్తిడికి లోను కాలేదు. బీమా సదుపాయం గురించి ఆలోచించింది లేదు. అయితే ఈ ఏడాది జనవరిలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన టీటీడీని కుదిపివేసింది. ఆ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు, గాయపడిన వారికి టీటీడీ ఆర్థిక సాయం చేసింది. అప్పటి నుంచే యాత్రికులకు బీమా సదుపాయం కల్పించాలన్న ఆలోచన మొదలైంది. కాకపోతే దానిపై సీరియస్‌గా దృష్టి సారించలేదు. అధికారులు, పాలక మండలి సభ్యుల మధ్య మాత్రం తరచుగా ఈ విషయమై చర్చ మాత్రం నడుస్తోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


# 'హరిహర వీరమల్లు' ట్రైలర్ జూలై 3న రిలీజ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చారిత్రక చిత్రం 'హరి హర వీరమల్లు' నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చింది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను జూలై 3న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. భారీ అంచనాల నడుమ తెరకెక్కుతున్న ఈ చిత్రం విడుదల తేదీని కూడా ఖరారు చేసింది. జూలై 24న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.మొఘల్ కాలం నాటి కథాంశంతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ మునుపెన్నడూ చూడని శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. మొఘల్ పాలకుల అధికారాన్ని ధిక్కరించి, ప్రజల పక్షాన నిలిచిన 'వీరమల్లు' అనే బందిపోటు యోధుడి సాహసగాథగా ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును దర్శకుడు ఏఎం జ్యోతికృష్ణ పూర్తి చేశారు.




అంతకుముందు, క్రిష్ జాగర్లమూడి ఈ చిత్రానికి దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో శ్రద్ధతో తీర్చిదిద్దుతున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి అందించిన సంగీతం ఇప్పటికే పెద్ద విజయం సాధించింది. విడుదలైన నాలుగు పాటలు సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుని సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఈ భారీ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీలక పాత్ర పోషిస్తుండగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నారు. వీరితో పాటు పలువురు ప్రముఖ నటులు ఈ సినిమాలో భాగమయ్యారు.జ్ఞానశేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, కె.ఎల్. ప్రవీణ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పిస్తున్నారు. ట్రైలర్ విడుదలతో సినిమా ప్రమోషన్లను వేగవంతం చేసి, జూలై 24న అత్యంత భారీ ఎత్తున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# మృణాల్ రెండు పడవల ప్రయాణం!



రాజమౌళి, కన్నడ రాకింగ్ స్టార్ యష్‌ల తరహాలో టీవీ సీరియల్ నుంచి వెండితెరపై ప్రత్యక్షమైన మరాఠీ బ్యూటీ మృణాల్ ఠాకూర్. 'సీతారామం'తో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించిన మృణాల్ విభిన్నమైన పాత్రలని ఎంచుకుంటూ కథానాయికగా హిందీ, తెలుగు భాషల్లో మంచి గుర్తింపుని సొంతం చేసుకుంది. మాతృభాష మరాఠీలో సినిమాలు తగ్గించి కేవలం హిందీ, తెలుగు భాషలపైనే ప్రత్యేక దృష్టిపెట్టింది. తెలుగులో నటించిన తొలి చిత్రం 'సీతారామం'తో మంచి మార్కులు కొట్టేసిన మృణాల్ ప్రస్తుతం ఆరు క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. అందులో రెండు తెలుగు సినిమాలు, నాలుగు హిందీ మూవీస్. ఇందులో ముందుగా అజయ్‌దేవగన్ నటిస్తూ నిర్మిస్తున్న 'సన్నాఫ్ సర్దార్ 2' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీన్ని 'సన్నాఫ్ సర్దార్'కు సీక్వెల్‌గా రూపొందించారు. తెలుగు హిట్ ఫిల్మ్ 'మర్యాద రామన్న' ఆధారంగా 'సన్నాఫ్ సర్దార్' రూపొందిన విషయం తెలిసిందే. అయితే తెలుగులో సీక్వెల్ చేయకుండానే కొత్త కథతో అజయ్‌దేవగన్ 'సన్నాఫ్ సర్దార్'కు సీక్వెల్‌ని చేస్తున్నాడు. ఇందులో అజయ్‌కి జోడీగా మృణాల్ కనిపించనుంది. యాక్షన్ కామెడీగా రూపొందుతున్న ఈ మూవీని జూలై 25న భారీగా రిలీజ్ చేస్తున్నారు. ఇందులో మృణాల్ పంజాబీ అమ్మాయిగా కనిపించనుంది. దీనితో పాటు హిందీలో మరో మూడు సినిమాలు చేస్తోంది. హై జవానీతో ఇష్క్ హెూనా హై, తుమ్ హెూతో, పూజా మేరీ జాన్ వంటి సినిమాల్లో నటిస్తోంది. ఇక తెలుగులో అడివి శేష్ నటిస్తున్న 'డెకాయిట్' చేస్తోంది. శృతిహాసన్ తప్పుకోవడంతో ఆ అవకాశాన్ని మృణాల్ దక్కించుకుంది. ఇక ఈ సినిమాతో పాటు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ మూవీలోనూ మృణాల్ ఠాకూర్ నటిస్తోంది. దీపికా పదుకునే మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో మృణాల్ ఠాకూర్ కూడా మరో హీరోయిన్‌గా కనిపించనుంది. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ మృణాల్ ఠాకూర్ కెరీర్‌కు ఓ మైలురాయిలా నిలిచే అవకాశం ఉందని, ఈ సినిమాతో స్టార్ హీరోయిన్‌ల జాబితాలో మృణాల్ చేరుతుందని బాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. హిందీతో పాటు తెలుగులోనూ క్రేజీ సినిమాల్లో నటిస్తూ రెండు పడవల ప్రయాణాన్ని సాఫీగా సాగిస్తున్న మృణాల్ రానున్న రోజుల్లో భారీ విజయాల్ని దక్కించుకుని స్టార్ హీరోయిన్‌ల జాబితాలో చేరడం ఖాయం.

# బిజీ లైఫ్‌లోనూ బంధం బలంగా.. చైతూ, శోభిత సీక్రెట్ ఇదే!



యువ సామ్రాట్ నాగ చైతన్య, నటి శోభిత ధూళిపాళ వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నా తమ వైవాహిక బంధం బలంగా ఉండేందుకు ఒక కచ్చితమైన నియమాన్ని పాటిస్తున్నామని వెల్లడించారు. గతేడాది వివాహ బంధంతో ఈ జంట ఒక్కటైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తమ వ్యక్తిగత జీవితాన్ని ఎంతో ఆనందంగా గడుపుతున్నామని చైతన్య తెలిపారు. తాజాగా ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన పర్సనల్ లైఫ్, వృత్తిపరమైన ఆసక్తుల గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.వివాహం తర్వాత తమ జీవితం ఎంతో సంతోషంగా సాగుతోందని నాగ చైతన్య అన్నారు. కెరీర్ పరంగా ఇద్దరూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నప్పటికీ, తమ అనుబంధాన్ని పటిష్ఠంగా ఉంచుకోవడానికి కొన్ని పద్ధతులు పాటిస్తామని చెప్పారు. "వృత్తిపరమైన పనుల వల్ల మేమిద్దరం కలిసి గడిపే సమయం తక్కువగా ఉంటుంది. అందుకే ఆ బంధాన్ని నిలబెట్టుకోవడం కోసం కొన్ని రూల్స్ పెట్టుకున్నాం. ముఖ్యంగా మేమిద్దరం హైదరాబాద్‌లోనే ఉన్నప్పుడు ఉదయం, రాత్రి భోజనం తప్పనిసరిగా కలిసే చేయాలని నిర్ణయించుకున్నాం" అని చైతన్య వివరించారు.వారాంతాలను పూర్తిగా తమ వ్యక్తిగత సమయానికే కేటాయిస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఆదివారాల్లో మాకు నచ్చినట్లు సమయం గడుపుతాం. ఇంట్లోనే మూవీ నైట్ ప్లాన్ చేసుకోవడం, బయట షికారుకు వెళ్లడం, ఇష్టమైన వంటకాలు ఆర్డర్ చేసుకోవడం లేదా కలిసే వండుకోవడం వంటివి చేస్తూ ఆ క్షణాలను ప్రత్యేకంగా మార్చుకుంటాం" అని తెలిపారు. తనకు రేసింగ్ అంటే ఇష్టమని, శోభితకు పుస్తకాలు చదవడం ఇష్టమని చెప్పారు. అయితే, ఇటీవల ఆమెకు రేస్‌ట్రాక్‌పై డ్రైవింగ్ నేర్పించానని, ఆ అనుభూతిని ఆమె ఎంతో ఆస్వాదించిందని చైతన్య సంతోషంగా పంచుకున్నారు.ఇదే ఇంటర్వ్యూలో తన నిజ జీవిత హీరోల గురించి కూడా చైతన్య మాట్లాడారు. తన కుటుంబ సభ్యులు కాకుండా, పారిశ్రామికవేత్త రతన్ టాటా అంటే తనకు ఎంతో గౌరవమని, ఆయన్ను ఒక స్ఫూర్తి ప్రదాతగా చూస్తానని చెప్పారు. "ఎలాన్ మస్క్ జీవిత ప్రయాణం నన్ను ఆశ్చర్యపరుస్తుంది. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ అంటే కూడా నాకు అభిమానం. ఇక మన తెలుగు చిత్ర పరిశ్రమకు వస్తే, దర్శకుడు రాజమౌళి అంటే ఎంతో ఇష్టం" అని నాగ చైతన్య తన అభిప్రాయాలను వెల్లడించారు.

# 'కాంటా లగా' బ్యూటీ షఫాలీ మృతిలో మిస్టరీ..

ఒకప్పటి సెన్సేషనల్ సాంగ్ 'కాంటా లగా'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటి షఫాలీ జరివాలా (42) ఆకస్మిక మరణం తీవ్ర కలకలం రేపుతోంది. ఆమె గుండెపోటుతో మరణించారని తొలుత వార్తలు వచ్చినా, ఈ ఘటనపై తాజాగా ముంబయి పోలీసులు స్పందించడంతో కేసు కీలక మలుపు తిరిగింది. షఫాలీ మరణాన్ని అనుమానాస్పద మృతిగా పరిగణిస్తున్నామని, అసలు కారణాలు ఇంకా తెలియరాలేదని ప్రకటించడంతో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అర్ధరాత్రి సుమారు ఒంటి గంట సమయంలో తమకు సమాచారం అందిందని, వెంటనే అంధేరిలోని షఫాలీ నివాసానికి చేరుకున్నామని తెలిపారు. "మేము ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించాం. అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం కూపర్ ఆసుపత్రికి తరలించాం. ఆమె మరణానికి దారితీసిన కచ్చితమైన కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు" అని పోలీసులు వెల్లడించారు. ఈ కేసును అనుమానాస్పద ఘటనగానే నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముంబయి పోలీసు తెలిపారు. ప్రస్తుతం ఫోరెన్సిక్ నిపుణులు షఫాలీ



అపార్ట్‌మెంట్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అదే సమయంలో పోలీసులు ఆమె ఇంట్లో పనిచేసే సిబ్బందిని, వంట మనిషిని ప్రశ్నిస్తున్నారు.శుక్రవారం రాత్రి షఫాలీ అస్వస్థతకు గురవడంతో ఆమె భర్త పరాగ్ త్యాగీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే, కుటుంబ సభ్యులు ఆమె మరణంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. "రాత్రి 11:15 గంటలకు షఫాలీని ఆసుపత్రికి తీసుకొచ్చారు. కానీ, అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయింది" అని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఈ ఉదయం షఫాలీ భర్త పరాగ్ త్యాగీ తమ పెంపుడు శునకంతో అపార్ట్‌మెంట్ బయట నడుస్తూ కనిపించడం గమనార్హం.2002లో విడుదలైన 'కాంటా లగా' రీమిక్స్ వీడియో సాంగ్‌తో షఫాలీ జరివాలా ఒక్క రాత్రిలోనే స్టార్‌గా ఎదిగారు. యువతలో ఆమెకు విపరీతమైన క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత సల్మాన్ ఖాన్ నటించిన 'ముజ్సే షాదీ కరోగీ' చిత్రంలో చిన్న పాత్రలో మెరిశారు. పలు టెలివిజన్ రియాలిటీ షోలలో పాల్గొన్న ఆమె, హిందీ బిగ్‌బాస్ సీజన్ 13లోనూ పోటీదారుగా అడుగుపెట్టారు. వ్యక్తిగత జీవితంలో ఆమె మొదట మ్యూజీషియన్ హర్మీత్ సింగ్‌ను వివాహం చేసుకుని, ఆ తర్వాత విడిపోయారు. అనంతరం నటుడు పరాగ్ త్యాగీని పెళ్లి చేసుకున్నారు. షఫాలీ మృతికి అసలు కారణం పోస్ట్‌మార్టం నివేదిక వస్తేనే తేలనుంది. పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

# ఆద్యంతం ఆసక్తికరంగా జూనియర్ టీజర్

ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ జూనియర్‌తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్న ఈ చిత్ర టీజర్ శుక్రవారం విడుదలైంది. ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటూ అందరినీ అలరిస్తోంది. కాలేజీ స్టూడెంట్‌గా కనిపించే హీరో కిరీటి, హీరోయిన్ శ్రీలీల మధ్య కథతో సినిమా నడుస్తుంది. టీజర్‌లో కిరీటి అదరగొట్టాడు. హీరోయిన్ శ్రీలీల కూల్‌గా కనిపించింది. టీజర్ చివరలో బాస్ పాత్రలో జెనీలియా డిసౌజా కనిపించడం మరింత ఆసక్తికరంగా ఉంది. జూనియర్ తెలుగు, కన్నడ, తమిళం, హిందీ, మలయాళ భాషలలో జూలై 18న గ్రాండ్ గా విడుదల కానుంది.




# ఆలయానికి రోబో ఏనుగును విరాళంగా ఇచ్చిన నటి త్రిష

ప్రముఖ సినీ నటి త్రిష తన జంతు ప్రేమను మరోసారి వినూత్నంగా చాటుకున్నారు. చెన్నైలోని ఓ ప్రసిద్ధ ఆలయానికి యాంత్రిక ఏనుగును (రోబోటిక్ ఏనుగు) విరాళంగా అందించారు. జంతు సంక్షేమ సంస్థ 'పీపుల్ ఫర్ క్యాటిల్ ఇన్ ఇండియా (పీఎఫ్‌సీఐ)'తో కలిసి ఆమె ఈ బృహత్కార్యాన్ని చేపట్టారు.చెన్నైలోని శ్రీ అష్టలింగ ఆదిశేష సెల్వవినాయకర్ ఆలయానికి 'గజ' అని పేరు పెట్టిన ఈ రోబోటిక్ ఏనుగును త్రిష కానుకగా ఇచ్చారు. గురువారం మంగళవాయిద్యాల మధ్య, వేద మంత్రోచ్చారణల నడుమ పీఎఫ్‌సీఐ సంస్థ నిర్వాహకులు ఈ యాంత్రిక ఏనుగును ఆలయ పూజారులకు శాస్త్రోక్తంగా అప్పగించారు. ఇకపై ఆలయంలో జరిగే పూజలు, ఉత్సవాలు, ఊరేగింపుల వంటి కార్యక్రమాలలో ఈ రోబో ఏనుగును వినియోగించనున్నారు.సాధారణంగా ఆలయ వేడుకల్లో నిజమైన ఏనుగులను ఉపయోగించడం వల్ల అవి శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతున్నాయని జంతు ప్రేమికులు ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, మూగజీవాలకు ఎలాంటి హాని కలగకుండా సాంప్రదాయాలను కొనసాగించేందుకు ఈ రోబోటిక్ ఏనుగును అందించడం ఒక గొప్ప ముందడుగుగా భావిస్తున్నారు.ఈ ఆలయానికి వేడుకల కోసం యాంత్రిక ఏనుగును బహుమతిగా ఇవ్వడం ఇదే మొదటిసారని భక్తులు తెలిపారు. జంతువుల పట్ల త్రిష చూపిన ఈ కరుణ, ఆమె తీసుకున్న చొరవను పలువురు భక్తులు, నెటిజన్లు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

